




## గౌతమ బుద్ధుని జీవన సూత్రాలు

# మానవాళికి మార్గదర్శకాలు

- ఆత్మీయ సమ్మేళనంలో వృక్షం ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత ఏఎస్అర్
- ముఖ్య అతిథగా హాజరైన కాంగ్రెస్ నేత దొడ్డా నగేష్.
- బౌద్ధ స్థూపం వద్ద సందడి చేసిన వృక్షం సంస్థ బృందం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మానవజాతి మనుగడ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అంటే గౌతమ బుద్ధుడు చూపిన సజీవన సూత్రాలు మానవాళికి నిజమైన మార్గదర్శకాలని వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఆవుల సైదేశ్వర రావు అన్నారు. ఆదివారం నేలకొండపల్లి మండలం బౌద్ధ స్తూపం వద్ద వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్, అ సంస్థ సుప్రీం టీం లీడర్స్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధినేత ఏ ఎస్ ఆర్ (అవుల సైదేశ్వర్ రావు) మాట్లాడుతూ ఆధునిక జీవన యానంలో గౌతమ బుద్ధుని జీవన సూత్రాలను మనుషులు పాటిస్తే జీవిత పరమార్థం తెలుస్తుందన్నారు. గౌతమ బుద్ధుడు చెప్పిన సూత్రాలు మన నిజ జీవితంలో పాటిస్తే సుఖమయ జీవనం ఆయురారోగ్యాలు పొందుకుంటామన్నారు. ముఖ్యంగా గౌతమ బుద్ధుడు తెలిపినట్టుగా ఒక లక్ష్యం సాధించాలంటే అందుకు కావలసిన కృషి, పట్టుదల, అంకితభావం, నిబద్ధత, క్రమశిక్షణ, లక్ష్యసాధన కోసం తపన ఉంటేనే మనిషి తన లక్ష్యం సాధిస్తాడని అన్నారు. ముఖ్యంగా ఏదైనా లక్ష్యాన్ని సాధించే క్రమంలో మనసును శాంతంగా ఉంచుకొని ఎడతెగని ప్రయత్నం, పవిత్రమైన ఆశయం ఉంటేనే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. మనం ఎంచుకున్న గమ్యం ముద్దాడే వరకు మన ప్రయత్నాన్ని విరమించవద్దని సుమారు 2500 సంవత్సరాల క్రితం మానవాళికి బుద్ధుడు తెలిపిన జీవన సూత్రం భూమి ఆకాశం ఉన్నంతవరకు సజీవంగా ఉంటాయన్నారు.



పేదలను ప్రేమించడం, ఎదుటివారి తప్పులు క్షమించడం, తన వలె ఎదుటివారిని గౌరవించడం గౌతమ బుద్ధుడు సమాజానికి చెప్పిన అత్యంత విలువైన సూత్రాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డ నగేష్ మాట్లాడుతూ.. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఒక ఉన్నతమైన లక్ష్యం వైపు గురిపెట్టి అది సాధించేంత వరకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తే సాధించలేనిది ఏమీ లేదన్నారు. ఈరోజు గౌతమ బుద్ధుని స్థూపం వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం నిజంగా గొప్ప విషయం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక చరిత్ర కలిగిన ఖమ్మం జిల్లాలోని బౌద్ధ స్తూపం సాక్షిగా ఈ ఏడాది మీరు అనుకున్న లక్ష్యాలను సాధించు కొని విజయం వైపు అడుగులు వేయాలని దొడ్డ నగేష్ ఆకాంక్షించారు. గౌతమ బుద్ధుని జీవన సూత్రాలు ప్రతి ఒక్కరు వారి నిజ జీవితంలో పాటించి సుఖమయ జీవనాన్ని గడపాలనీ, ప్రశాంతత మనిషికి ఆయుష్షును పెంచుతుందని దొడ్డ నగేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఆవుల సైదేశ్వర రావు, హరినాథ్, బ్రహ్మం, రంగయ్య, సూర్యనారాయణ, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.



శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవి, మహంకాళి దేవి నటరాజ్ నగర్ సబ్జీ మండి మంత్రి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ఇద్దరి మంత్రిలచే బ్రోచర్ విడుదల చేయడం జరిగినది. పూజా కమిటీ ప్రభుత్వం ద్వారా 11లక్షల చెక్కును ఇద్దరు మంత్రులు కలిసి ఇవ్వడం జరిగినది. నందకిషోర్ పేట అధ్యక్షతన ఈ చెక్కును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, హైదరాబాద్ కలెక్టర్, దేవాదాయ శాఖ కమిష నర్, ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్, కోశాధికారి కట్ట శ్రీనివాస్, సలహాదారులు జలగరి వేణు, కట్ట నర్సింగ్ రావు, శ్యాంసుందర్, గాండ్ల నిరంజన్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్, జూలై07(కెరటం ప్రతినిధి)